క్లుప్తంగా

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతున్నార న్నారు. పాలక వర్గ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు మోత్కూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభిస్తారని, రైతులు హాజరు కావాలని కోరారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రామచందర్ సల్ల రాజయ్య, రాజలింగం, సిద్ధంకి, శంకర్, పెంబర్తి శాంతమ్మ, కొమ్ము వరమ్మ, దేవరకొండ మంజుల, సల్ల శ్యామల, భాగ్యమ్మ, లక్ష్మినర్సమ్మ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : విద్యుత్, ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 1104యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న విద్యుత్ సౌధలో తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సురేష్, నోముల యాదయ్య, కనుతాల సత్తిరెడ్డి, కూనూరు మహేష్, మోటె యాదగిరి వి.గోపాల్ ఎండీ చాంద్, శిరీష, మీర్జా అర్షద్ బేగ్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

గుండాల : గుండాల మండల విద్యుత్ ఇన్‌చార్జ్ ఏఈగా అంబాల నర్సింహ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఇన్‌చార్జ్ ఏఈ భరత్ యాదగిరిగుట్టకు బదిలీ కాగా రాజపేటలో పని చేస్తున్న అంబాల నర్సింహ గుండాల మండల ఇన్‌చార్జ్ ఏఈగా నియమితులయ్యారు. అదే విధంగా లైన్ ఇన్‌స్పెక్టర్‌గా కూరాకుల అంజయ్య బాధ్యతలు స్వీకరించారు.

తడక రమేష్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు అల్లి భారతమ్మ, గుండు నిర్మల, సుజాత, పెంట మయూరి, ఆడెపు భిక్షపతిలకు త్రిఫ్ట్ ఫండ్ వాటాధనాన్ని మూడేళ్ల పాటు చెల్లించిన పీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేశ్‌ను గురువారం చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేతజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, వేశాల మురళి, మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, అంకం పాండు, రాపోలు శ్రీను, సూరెపల్లి రవీందర్, ముస్కూరి నర్సింహ, భోగ విష్ణు, శశికళ, చేనేత నాయకులు ఆటిపాముల మహేందర్, ఈపూరి విష్ణు, భారత భూషణ్ పాల్గొన్నారు.

టీజీఐఐసీ చైర్‌పర్సన్‌కు..

యాదగిరిగుట్ట: టీటీడీ లోకల్ ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు వర్లోజు వెంకటేష్ గురువారం తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రీశుడి లడ్డూ ప్రసాదం అందజేసి, పట్టుశాలువాతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలపతి, గౌలికార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ రద్దయ్యే వరకు పోరాటం

రామన్నపేట : మండలంలో సిమెంట్ పరిశ్రమ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగించాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని పరిశ్రమ ఏర్పాటుకు అనుమతించొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఆయనవెంట వరికల్ గోపాల్, నన్నూరి శంకర్‌రెడ్డి బొడ్డు వెంకటేశం, బొడ్డు శంకరయ్య ఉన్నారు.

ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయొద్దు

భువనగిరిటౌన్ : ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించినప్పటికీ ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయొద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తుండటాన్ని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల ఎదుట యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సాయి, నితీష్ ,శివ, సాయి, మణికంఠ, వరుణ్ తేజ, రాజేష్, ఉదయ్, కిరణ్, యశ్వంత్, శివ, ఉపేందర్, భాస్కర్, దినేష్, రాహుల్, మాధవ రెడ్డి, సిద్దు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నిలిచిన మోత్కూరు – రాజన్నగూడెం రోడ్డు పనులు
- ఓ వైపు కంకర పరిచి వదిలేసిన వైనం
- ఆరు నెలలుగా పనుల్లో పురోగతి కరువు
- కంకర రాళ్లు, దుమ్ముతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్

బాబోయ్.. ఇదేం రోడ్డు



బురదమయంగా మారిన మోత్కూరు - రాజన్నగూడెం రోడ్డు

మోత్కూరు : మోత్కూరు–రాజన్నగూడెం మధ్య చేపట్టిన బీటీరోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం నుంచి రాజన్నగూడెం గ్రామం వరకు రోడ్డు విస్తరణ, పునర్నిర్మాణ పనుల కోసం 2021–22లో అప్పటి ప్రభుత్వం రూ.5.80 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనుల చేపట్టేందుకు అప్పట్లో సీ5 ఇన్‌ఫ్రా కంపెనీ టెండర్ దక్కించుకుంది. వివిధ కారణాల చేత సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్ దక్కించుకున్న కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి పనులు చేసేందుకు ఒప్పించారు. దీంతో ఈ ఏడాది జనవరిలో ఎమ్మెల్యే మందుల సామేల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నెల రోజుల పాటు రోడ్డు పనులు చురుగ్గా సాగాయి. బిల్లులు సకాలంలో రాకపోవడంతో రోడ్డు పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు.

ఓ వైపు కంకర.. మరోవైపు మట్టి

మోత్కూరు–రాజన్నగూడెం మధ్య 3 కిలోమీటర్ల వరకు ఓ వైపు కంకర, మరో వైపు మట్టి పరిచి వదిలేశారు. ఆరు నెలలుగా రోడ్డు పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర రాళ్లు, దుమ్ముతో కారణంగా నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్నపాటి వర్షం పడిన మట్టిరోడ్డు బురదమయంగా మారుతుండడం, కంకరపై వాహనాలు నడవక ప్రయాణికులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పనుల పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వాహనాల రాకపోకలతో దుమ్ము వస్తుండడంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఓ వైపు కంకర పోసి వదిలేయడంతో పెద్ద వాహనాలు వెళ్లినప్పుడు టైర్ల కింద నుంచి రాళ్లు ఎగుర వచ్చి తాకుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– మందడి మహిపాల్‌రెడ్డి, రాజన్నగూడెం

రోడ్డు పనులు పూర్తి చేయాలి



“ ప్రతి రోజు మోత్కూరు నుంచి ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామానికి రాజన్నగూడెం రోడ్డు మీదుగా వెళుతుంటాం. పారుపల్లి ప్రజలకు వైద్యం అందించి తిరిగి మోత్కూరుకు చేరుకుంటాం. మోత్కూరు–రాజన్నగూడెం గ్రామాల మధ్య కంకర పోసి సుమారు 6 నెలలు అవుతుంది. ఇంత వరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదు. ద్విచక్ర వాహనాలను నడపాలంటే నడుపలేక పోతున్నాం. ఓ వైపు మా నడుములు, వాహనాలు దెబ్బ తింటున్నాయి.

– గనగాని నర్సింహ, మోత్కూరు

రెండో రోజు అవార్డు ఎంక్వైరీ బహిష్కరణ



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న భూనిర్వాసితులు

చౌటుప్పల్ : రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్ మండలానికి సంబంధించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అవార్డు ఎంక్వైరీలో నిర్వాసితులు ఎవ్వరూ పాల్గొనలేదు. షెడ్యూల్ ప్రకారం తంగడపల్లి, నేలపట్ల రెవెన్యూ గ్రామాలకు సంబంధించి జరగాల్సి ఉన్నప్పటికీ నిర్వాసితులంతా మూకుమ్మడిగా బహిష్కరించారు. అవార్డు ఎంక్వైరీని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వబోమని బాధితులు హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 40 కిలో మీటర్ల నిబంధన పాటించాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలైన్‌మెంట్ మార్చకపోతే బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలన ఇకోరారు. ఆర్డీఓ శేఖర్‌రెడ్డి వచ్చి సమావేశంలో పాల్గొనాలని రైతులకు సూచించగా ససేమిరా అన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, చింతల ప్రభాకర్‌రెడ్డి, రాములు, సందగళ్ల మల్లేష్, బోరెం ప్ర కాష్‌రెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంఎస్‌గౌడ్, జాల శ్రీశైలం, జాల వెంకటేశం,జాల శ్రీశైలం, జంగయ్య, మైసయ్య, పెద్దజంగయ్య, నర్సింహ, మదుసూధన్, ఉష్కాగుల రమేష్, సంజీవరెడ్డి, ఎం.యాదయ్య, మార్గం మల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సహకార అధికారి, మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు తోపాటు మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తేమశాతం రైతుల తమ కల్లాల వద్దనే ధాన్యాన్ని ఆరబోసుకొని తీసుకు నిరావాలని సూచించారు. తాళ్లసింగారం కేంద్రంలో సన్న రకాలకు ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఏఓ ముత్యాల నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, రామన్నపేట ఫీల్డ్ ఏఆర్ కె.సురేష్, పీఏసీఎస్ సీఈవో ఎరుకల రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, గుండెబోయిన రూపమ్మమల్లయ్య, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, కామిశెట్టి శైలజ పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ నీటి సహాయకుల శిక్షణ



యాదగిరిగుట్టరూరల్ : సర్టిఫికెట్లు చూపిస్తున్న వాటర్‌మెన్లు

యాదగిరిగుట్ట రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామ నీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛమైన నీరు అందించడానికి తీసుకున్న శిక్షణ తరగతులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని వాటర్ ట్యాంక్‌ల శుభ్రత, క్లోరినేషన్ విధానం, లీకేజీలైన మిషన్ భగీరథ పైపుల మరమ్మతులు, నిర్వాహణ పనులను ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శుద్ధి చేసిన జలాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీమ్, ఏఈఈ ప్రజ్ఞ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలి

రాజాపేట : స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎంపీడీఓ నాగవేణిలు అన్నారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మంచినీటి సహాయకులకు మండల పరిషత్ కార్యాలయంలో ఇస్తున్న శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వాటర్‌మెన్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ పద్మావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలతో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈనెల 29న నల్లగొండలో నిర్వహించే మాదిగల ధర్మ యుద్ధ సదస్సును జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీను, చంద్రస్వామి, యాకరి నర్సింగ్‌రావు, దేవేందర్, శ్రీనివాస్, బక్కన దాస్, సోమారపు శంకర్, భిక్షపతి, కరగల్ల కుమార్, శివశంకర్, ఎడ్ల లింగస్వామి, నర్సింహ, స్వామి, ఏర్పుల రమేశ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సబ్ మార్కెట్ యార్డును అప్‌గ్రేడ్ చేయాలి

మోటకొండూర్: సబ్ మార్కెట్ యార్డును అప్ గ్రేడ్ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తండ కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జీఓ 43 ప్రకారం మార్కెట్ యార్డుగా అప్‌గ్రేడ్ చేశారా లేదా అనే దానిపై పాలకులు స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, మల్ల అశోక్, బాల్ద నర్సింహులు, ఆలేటి నాగరాజు, ప్రదీప్ ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

మోటకొండూర్: మోటకొండూర్ సబ్ మార్కెట్ యార్డును మార్కెట్ యార్డుగా అప్‌గ్రేడ్ చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం సబ్‌మార్కెట్ యార్డ్ ఎదుట నిరసన తెలిపారు. అనుసరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బురాన్, గంధమల్ల మధు, నక్కిర్త ఉప్పలయ్య, భూమండ్ల శ్రీశైలం, బొట్ల ప్రశాంత్, గంధమల్ల రాజు, దడిగె మధు తదితరులు ఉన్నారు.

సదర్ సమ్మేళనానికి తరలిరావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : ఈ నెల 27న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి యాదవ సోదరులు తరలిరావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలో జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు శెట్టి బాలయ్య యాదవ్, వడిచెర్ల కృష్ణ యాదవ్, రాసాల దత్తు యాదవ్, మంద జంగయ్య యాదవ్, మదన బోయిన నరేష్, కృష్ణ యాదవ్, యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్, జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు కొడారి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

అడ్డగూడూరు : పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన పదార్థాలతో కేకులు తయారీ

– బేకరీ యజమానిపై కేసు నమోదు

వలిగొండ : గడువు ముగిసిన పదార్థాలతో కేకులు తయారు చేసి అమ్ముతున్న ఓ బేకరీ యజమానిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం.. మండలకేంద్రంలోని సంజయ్ బెంగళూరు బేకరీ షాపులో గడువు ముగిసిన పదార్థాలతో కేకులు తయారుచేసి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు స్థానిక పోలీసులు గురువారం బేకరీలో తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న సింథటిక్ రంగులు, గడువు ముగిసిన పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బేకరీ యజమాని సాగనయ్యపై ఫుడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

వలిగొండ : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగారం క్రాస్ రోడ్డు వద్ద భువనగిరి మండలంలోని పచ్చర్లబోడు తండాకు చెందిన ధరావత్ వెంకటేష్, కున్సోతు బలరాంలు ఆటోలో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుట్టను లీజుకు ఇవ్వొద్దని వినతి

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక పరిధిలోని మణియండ్లగుట్టను లీజుకు ఇవ్వొద్దని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం డీసీపీ రాజేష్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వగాని శ్రీహరి, జువ్వగాని సుమన్, నలమాస దయాకర్, జువ్వగాని శ్రీకాంత్, లింగస్వామిపలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



భువనగిరి : సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి : బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. గురువారం బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువత బీజేపీ పార్టీలో చేరేందుకు అసక్తి చూపిస్తున్నారన్నారు. ర్యక్రమంలో బీజేవైఎం జిలా అధ్యక్షుడు పట్నం కపిల్, బట్టు క్రాంతి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, పట్టణ కమిటి అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీజేవైఎం జిల్లా నాయకులుమల్లీకార్జున్, శ్రీధర్, రమేష్, స్వామి, శివప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని ప్రాంతంలో కౌన్సిలర్ జనగాం కవితా నర్సింహ్మాచారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు పదాధికారి మర్రి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మోత్కూరులోని నియో స్పోర్ట్స్ క్లబ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదుపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచే సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అధ్యక్షత వహించగా నియోజకవర్గ కన్వీనర్ కె.రవి, కూరాకుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, సైదులు, చేకూరి మల్లేషం, ముత్తినేని తిరుమలేష్, రాము, తీగల శ్రీధర్, సత్యనారాయణ, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బొమ్మలరామారం(తుర్కపల్లి): తుర్కపల్లి మండలంలోని ఓ గిరిజన తండాలో గురువారం జరగాల్సిన బాల్య వివాహాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారులు అడ్డుకున్నారు. బొమ్మలరామారం మండలం గోవింద్ తండాకు చెందిన వ్యక్తితో బాలిక వివాహం జరిపేందుకు ఆమె తల్లిదండ్రులు లగ్న పత్రిక రాసుకున్నారు. గురువారం వివాహం జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. పక్కా సమాచారం అందుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం అధికారులు గిరిజన తండాను సందర్శించి బాలిక తల్లిదండ్రులు, బంధువులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అమ్మాయి వయస్సు నిర్ధారించడానికి కావలసిన సర్టిఫికెట్లతో పాటు అబ్బాయి తరఫు బంధువులను తీసుకొని భువనగిరి సీడబ్ల్యూసీ కార్యాలయానికి రావాలని చెప్పి వెళ్లారు. మధ్యాహ్నం ఇరువురు బంధువులతో మాట్లాడి బాల్య వివాహం చేస్తే జరిగే అనర్థాలను వివరించారు. సదరు బాలికను బాలసదన్‌కు తరలించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జయశ్రీ, స్త్రీశిశు సంక్షేమ శాఖ బాల పరిరక్షణ విభాగం అధికారులు సైదులు, మహిపాల్, విజయరాణి పాల్గొన్నారు.

మెనూ తప్పనిసరి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ

బొమ్మలరామారం : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని డీఈఓ సత్యనారాయణ సూచించారు. బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎస్ఏఐ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. నాణ్యమైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం రోజారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ భాగ్య ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం



మోత్కూరు : మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మోత్కూరు : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మను గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాదరి కిశోర్‌కుమార్ మతి స్థిమితం కోల్పోయి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వెంటనే మంత్రిని క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్, పేలపూడి వెంకటేశ్వర్లు, పర్రెపాటి యుగేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, మెంట సురేష్, బద్దం నాగార్జున్‌రెడ్డి, కుమారస్వామి, పల్లె భిక్షం, రాజు, కోమటి మత్స్యగిరి, మెంట నర్సింహ, మెంట నగేష్, ఉయ్యాల అంజయ్య, కోళ్ల రాములు, గడ్డం లక్ష్మయ్య, అన్నెపు పద్మ, కురుమిల్ల ప్రమీల, సోమలక్ష్మి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి సందీప్ రెడ్డి, మారిశెట్టి మల్లేష్, మేకల పవన్ ,సూర్యకుమార్, మహేందర్, జీవన్, మల్లేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

రామన్నపేట: రామన్నపేట శివారులోని రైస్ మిల్లు సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లయ్య తె లిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువా రం స్థానిక పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేశారు. నిందితుల నుంచి రూ.3940 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

వలిగొండ : గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కర్నెకాటి యాదయ్య అన్నారు. తన సొంత నిధులతో గ్రామంలో నిర్మించిన రచ్చబండను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, జక్కల రాములు, జక్కల మత్స్యగిరీ, సురేష్, నరేందర్, నవీన్ పాల్గొన్నారు.

రాజాపేటలో ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గురువారం ఐఎంసీ (ఇంటర్‌నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ మల్లికార్జున్, డాక్టర్ బోగ జ్ఞానేందర్, కృష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని వినతి

చౌటుప్పల్ రూరల్: మండలంలోని రెడ్డిబాయి గ్రామ స్టేజీ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని పంతంగి టోల్‌ప్లాజా జీఎంకు గురువారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నందగిరి శ్యాంప్రసాద్, పరమేష్, శివకుమార్,నరేష్, లింగస్వామి పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

భువనగిరి : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, రోటరీ క్లబ్, జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు రంగారావు, శెట్టి బాలయ్య, వైజయంతి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఉడుత భాస్కర్,ఆగేశ్వర్, బోజ్జ వెంకటేశ్,మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం

భువనగిరి క్రైమ్ : భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబళ్లు సుష్మాస్వరాజ్, లక్ష్మీప్రసన్నలు ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ ఉదోగ్యాన్ని సాధించారు. గురువారం రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో టీచర్‌పోస్టు సాధించిన మహిళా కానిస్టేబుళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అశోక్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు సుధాకర్, కృష్ణ, మహిళా కానిస్టేబుళ్లు అనూష, ధనలక్ష్మి, హోంగార్డ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

త్రిఫ్టు ఫండ్ బకాయిలు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : త్రిఫ్టు ఫండ్ బకాయిలు వెంటనే చెల్లించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. గురువారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు త్రిఫ్టు డబ్బుల చెల్లింపులో వ్యక్తిగత రుణాలు పట్టుకోవద్దన్నారు. బ్యాంక్ అధికారులు వ్యక్తిగత రుణాలు వెంటనే చెల్లించాలని చేనేత కార్మికులను ఒత్తిడి చేయడం సరికాదని కార్యక్రమంలో గుర్రం నర్సింహా, కోడి బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెట్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని వినతి

చౌటుప్పల్ : నామినేటెట్ పదవుల్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అధ్యక్షుడు పెద్దగోని రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

భువనగిరి క్రైమ్ : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని నందనం గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం నందనం గ్రామానికి చెందిన కొండాపురం బాలరాజు తండ్రి సురేష్ కుటుంబ సమేతంగా హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 20న ఇంటికి తాళం వేసి బాత్‌రూంలో తాళం పెట్టి ఉప్పల్ వెళ్లారు. గురువారం ఉదయం ఇంటి పక్కన ఉన్న తన పెద్దమ్మ అయిన పార్వతమ్మ తనకు ఫోన్ చేసి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంటికి వచ్చారా అని అడుగగా రాలేదు అని చెప్పారు. ఆ వెంటనే అక్కడి నుంచి బయలు దేరి ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లో ఉన్న బీరువా తాళం తీసి అందులో ఉన్న నాలుగున్నర తులాల లాంగ్ చైన్, మూడు తులాల నక్లెస్, అర్ధతులం పట్టీలు, పావుతెత్తు చెవి కమ్మలు, 60 తులాల వెండి పట్టగొలుసులుతో పాటుగా రూ.19వేల నగదు దొంగిలించినట్లు గుర్తించారు. ఆ వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

కాపర్ వైర్..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గంగమూలతండా, గాంధీనగర్‌తండాల పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద గల రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైరు చోరీకి గురైంది. గురువారం ట్రాన్స్‌కో ఏఈ దివ్య తెలిపిన వివరాల ప్రకారం.. గంగమూలతండా, గాంధీనగర్‌తండాల పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్లలో విద్యుత్ వైర్లు తొలగించి, ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి అందులోని రూ.2లక్షల విలువ గల కాపర్ వైరును చోరీ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.